



















టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

# T-SAT టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

మార్చి 2026

Vol. VIII, Issue 15













టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

T-SAT టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
MARCH 2026
Vol. VIII, Issue 15
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్



ఒక పదార్థంలో ఉన్న అణువుల కంపనాల గురించిన సమాచారాన్ని, అణువుల నిర్మాణ శిల్పాన్ని తెలుసుకోవచ్చనే విషయాన్ని సి.వి. రామన్ ధృవపరిచారు. ప్రపంచ వైజ్ఞానిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించిన ఈ పరిశోధనకు గాను ఆయనకు నోబెల్ పురస్కారం దక్కింది. ఘన, ద్రవ, వాయు పదార్థాల గుండా కాంతి ప్రసరించినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుందని 'రామన్ ఎఫెక్ట్' నిరూపించింది. దీనివల్ల వైద్య రంగంలో అవసరమయ్యే మందుల విశ్లేషణ, పరిశ్రమల్లో కృత్రిమ రసాయన సమ్మేళనాల పరిశీలనతో పాటు రసాయనిక పదార్థాలలో అణు, బణు నిర్మాణాల పరిశీలన సుసాధ్యం అయింది. ఈ నేపథ్యంలో 1928, ఫిబ్రవరి 28న ఎఫెక్టును కనుగొన్న జ్ఞాపకార్థం ఆ రోజున జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. 2026 థీమ్, "సైన్స్‌లో మహిళలు: వికసిత్ భారత్‌ను ఉత్ప్రేరకపరచడం", భారతదేశంలో సైన్స్, టెక్నాలజీ మరియు ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో మహిళల కీలక పాత్రను నొక్కి చెబుతుంది. ఈ దిశగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణిత రంగాలలో మహిళలు మరియు బాలికల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైన ఉంది. ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థుల్లో సైన్స్ అంటే మక్కువ కలిగేలా స్ఫూర్తిని నింపితే "విజ్ఞాన భారతం" ఆవిష్కృతమవుతుంది!

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- పిల్లల్లో అభద్రతా భావం రాకుండా చూడాలి: డీఎస్పీ, సీతా రెడ్డి
- టీజీ ఎప్‌సెట్ 2026: టి-సాట్ ప్రత్యక్ష అవగాహన కార్యక్రమం
- సహ ఉపాధ్యాయుడిగా "ఏఐ" ఏనిమేషన్ తరగతి గది
- సమగ్ర శిక్ష: పాఠశాల విద్యాశాఖ విద్యా నైపుణ్యాభివృద్ధి ప్రసారాలు
- తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్: డిజిటల్ లెసన్స్
- టి-సాట్ ప్రసారం చేస్తున్న ఎప్‌సెట్ 2026 అవగాహన పాఠాలు
- టీజీ ఎడ్సెట్ 2026: టి-సాట్ ఆధ్వర్యంలో గైడెన్స్ క్లాసులు
- లా అండ్ పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్: శిక్షణ తరగతులు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కార్యక్రమాలు
- జనరల్ నాలెడ్జ్: జనవరి 2026 ముఖ్యమైన తేదీలు
- మనోమిత్ర: పరీక్షల ఒత్తిడి – పరిష్కారమార్గాలు
- రైతుమిత్ర: వివిధ పంటల్లో విత్తనోత్పత్తి – మెళకువలు


### పిల్లల్లో అభద్రతా భావం రాకుండా చూడాలి: డీఎస్పీ, సీతా రెడ్డి




అపాయం లేదనే భావన పిల్లల్లో ఎక్కడైతే కలుగుతుందో దానిని భద్రత అంటామని వుమెన్ సేఫ్టీ వింగ్ డీఎస్పీ, సీతా రెడ్డి అన్నారు. టి-సాట్ వేదికగా జరిగిన ప్రత్యక్ష కార్యక్రమంలో "పిల్లల భద్రత" అనే అంశంపై సీతా రెడ్డి మాట్లాడుతూ శారీరక, భావోద్వేగ, మానసిక భద్రత అంటే ఏమిటి, ప్రతికూల పరిస్థితుల్లో ఎలా రక్షణ తీసుకోవాలో వివరించారు. అపరిచితులు అకారణంగా బహుమతులిచ్చినా, అగంతకులు బెదిరించినా జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు, తమ తోటివారికి వివరించాలని అన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 112, 100 కు ఫోన్ చేస్తే పోలీసులు భద్రత కల్పిస్తారని సూచించారు. ప్రభుత్వేతర సంస్థ రుభారో సభ్యులు పావని మాట్లాడుతూ ................

## LAWCET

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మే నెలలో నిర్వహించబోతున్న తెలంగాణ లా అండ్ పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం...

Continued on page 08

## TG EAPCET

ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో చేరేందుకు తెలంగాణా ప్రభుత్వం ఎప్‌సెట్ "కామన్...

Continued on page 02

## GENREAL STUDIES

పోటీ పరీక్షలకు సంసిద్ధులయ్యే అభ్యర్థులు ముందుగా దృష్టి సారించేది సిలబస్ ఆధారంగా రూపొందించిన పుస్తకాలు లేదా...

Continued on Page 09

## AROGYAMITHRA

సైనసెస్ గదుల్లో వచ్చే వాపును సైనస్ అంటారని సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కెవిఎస్ఎస్ఆర్కే శాస్త్రి అన్నారు. ఆరోగ్యమిత్ర...

Continued on page 12

## RAITHUMITHRA

తెలంగాణ జిల్లాల్లో విత్తనోత్పత్తికి చక్కటి వాతావరణంతో పాటు పుష్కలమైన వనరులు ఉన్నాయని, అంతకుమించి అభ్యుదయ రైతు...

Continued on page 14

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. పిల్లల మనోభావాలను తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని, వారి అంగీకారం లేకుండ ఎలాంటి చర్యలు చేపట్టకూడదని అన్నారు. ఎమ్.వి ఫౌండేషన్, నేషనల్ కన్వీనర్ ఆర్. వెంకట రెడ్డి మాట్లాడుతూ పిల్లలు కోరుకునే భరోసానిచ్చే వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలని పేర్కొన్నారు. నేడు డిజిటల్ మీడియాలో పిల్లలు భరోసా లేని భద్రతకు గురవుతున్నారని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## టీజీ ఎప్‌సెట్ 2026: టి-సాట్ ప్రత్యక్ష అవగాహన కార్యక్రమం




ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో చేరేందుకు తెలంగాణా ప్రభుత్వం ఎప్‌సెట్ "కామన్ ఎంట్రన్స్ టెస్ట్" ను మే 13, 14 తేదీలలో నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ నిర్వహిస్తున్న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2026 పై అభ్యర్థులకు పూర్తి అవగాహన కల్పించేందుకు టి-సాట్ ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని ఈ గురువారం ప్రసారం చేసింది. కార్యక్రమంలో పాల్గొన్న టీజీ ఎప్‌సెట్ కన్వీనర్, డాక్టర్ కె. విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎప్‌సెట్ ఎంట్రన్స్ టెస్ట్ లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. ఆన్ లైన్ లో దరఖాస్తు ఎలా చేసుకోవాలి, ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, ఏమైనా సందేహాలు వస్తే ఎవరిని సంప్రదించాలి మొదలైన విషయాలను తెలియజేశారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను విజయ్ కుమార్ రెడ్డి నివృత్తి చేశారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా డా. ఎస్. క్రిష్ణ వ్యవహరించారు.

## సహ ఉపాధ్యాయుడిగా "ఏఐ" ఏనిమేషన్ తరగతి గది




జాతీయ దినోత్సవం సందర్భంగా టి-సాట్ "సహ ఉపాధ్యాయుడిగా ఏఐ - ఏనిమేషన్ తరగతి గది" అనే అంశంపై ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేసింది. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కొత్తగూడెం మండల ప్రజా పరిషత్ పాఠశాల ఎస్జీటి, బండి నాగేశ్వర రావ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆసక్తిగా పాఠాలు వినడానికి సాంకేతికతను వినియోగించాల్సిన సమయం ఆసన్నమైందని, అందుకు ఏఐ పరిజ్ఞానాన్ని అనుసంధానం చేసుకొని పాఠ్యాంశ బోధన చేయాలని అన్నారు. అందుకు తగ్గట్టుగ తను గుగూల్ లో ఉచితంగా లభిస్తున్న ఏనిమేషన్ టూల్స్ తీసుకొని పాఠ్యాంశాలను పిల్లలకు ఆసక్తి కలిగేలా రూపొందించానని అన్నారు. జిల్లా పరిషత్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ డి. క్రిష్ణా రావ్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా బోధనా స్వరూపాన్ని మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## సమగ్ర శిక్ష: పాఠశాల విద్యాశాఖ విద్యా నైపుణ్యాభివృద్ధి ప్రసారాలు




విద్యార్థుల వికాసాభివృద్ధికి పాఠ్యాంశాలతో పాటు సహపాఠ్యాంశాల పట్ల కూడా అవగాహన కల్పించినట్లయితే సమగ్ర విద్యను అందించినట్లవుతుందనే ఉద్దేశ్యంతో పాఠశాల విద్యాశాఖ టి-సాట్ వేదికగా ప్రత్యక్ష కార్యక్రమాలను ప్రసారం చేస్తోంది. ఈ నేపథ్యంలో గతవారం ప్రసారమైన కార్యక్రమాలను సమీక్షిద్దాం. సోమవారం కార్యక్రమంలో శారీరక ధృడత్వంతో సహా మానసిక సంకల్పాన్ని బలపరిచే వ్యాయామ విద్యను ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్యాస్థాయి వరకు ఏవిధంగా అమలు చేయాలో విషయ నిపుణులు వివరించారు. మంగళవారం నాటి కార్యక్రమంలో నేటి పోటీ ప్రపంచంలో వ్యక్తిత్వ నైపుణ్యాలతో పాటు విద్యార్థులు తమ వృత్తి ఉద్యోగాలను ఏ విధంగా ఎంచుకోవాలో నిపుణులు మార్గదర్శకత్వం చేశారు. సివి రామన్ ఎఫెక్ట్ కనుగొన్న ఫిబ్రవరి 28 నాడు జరుపుకునే జాతీయ విజ్ఞాన దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను, అమలు చేస్తున్న కార్యకలాపాలను బుధవారం నాడు చర్చించారు. శుక్రవారం నాడు విద్యార్థులు వారి నిత్య జీవితంలో ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యాలను ఏవిధంగా పెంపొందించుకోవాలో "భావోద్వేగ శ్రేయస్సు" అనే అంశంపై నిపుణులు సమగ్ర విశ్లేషణ చేశారు.





"బద్దకమే ప్రథమ శత్రువు, దాన్ని దరి చేరనివ్వ కూడదు" - గాంధీజీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# 22.02.2026 TO 28.02.2026

| |
|---|
| Session on Physical Education (T/M) \| SCERT \| School Education Department \| T-SAT |
| Session on Career Guidance \| SCERT \| School Education Department \| T-SAT |
| A Session on Science Day Activities \| SCERT \| School Education Department \| T-SAT |
| A Session On Emotional Well - Being \| SCERT \| School Education Department \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 23

- రోటరీ క్లబ్ చికాగోలో స్థాపించబడింది – 1905
- భారత మాజీ టెస్ట్ క్రికెటర్ రామన్ లాంబ ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు తలకు బంతి తగిలి మూడు రోజుల తరువాత మరణించాడు – 1998
- ప్రపంచ శాంతి మరియు అవగాహన దినం
- జాన్ కీట్స్ (ఇంగ్లీష్ కవి) మరణం – 1821
- ఇంద్రజాలికుడు పి.సి.సర్కార్ జయంతి – 1913
- 91వ అకాడమీ అవార్డులలో భారతదేశానికి చెందిన ఏ.ఆర్.రెహమాన్ కు రెండు ఆస్కార్ అవార్డులు లభించాయి – 2009
- టిడిపి నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి – 1957
- మల్లన్నసాగర్ జలాశయంను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించాడు - 2022


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...


## ఇసిసిఇ డే కార్యకలాపాలు: ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమం



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇసిసిఇ డే దిశా నిర్దేశ కార్యక్రమం టి-సాట్ వేదికగా ప్రసారమైంది. ఈ నేపథ్యంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సభ్యులు, బి. కరుణ శ్రీ మాట్లాడుతూ మార్చ్ నెలకు సంబంధించిన కరిక్యులంపై అవగాహన, ఫిబ్రవరి నెలలో జరిగిన ఇసిసిఇ డే కార్యకలాపాల గురించి చర్చించడం కార్యక్రమం ఉద్దేశ్యమని అన్నారు. సంస్థ విస్తరణ అధికారి జి. విజయలక్ష్మి వచ్చే వార్షిక విద్యా సంవత్సరంలో పూర్వ లిఖిత, పూర్వ గణిత భావనలను పిల్లల్లో పెంపొందించాలని కోరారు. రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు ఎమ్. సాయ్ ప్రవీణ్ మాట్లాడుతూ ఆటలు, పాటలు, కథలను నేర్పేటప్పుడు పిల్లలను భాగస్వామ్యులయేలా కార్యక్రమాలను రూపొందించాలని అన్నారు.

## తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్: డిజిటల్ లెసన్స్

నల్గొండ, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ "ఐసెట్ 2026" పరీక్షలు నేపథ్యంలో టి-సాట్ డిజిటల్ లెసన్స్ అందిస్తున్నట్టు సీఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు. ఫిబ్రవరి 23 నుండి మే నెల 12వ తేదీ వరకు 80 రోజుల పాటు 320 ఎపిసోడ్స్ టి-సాట్ ప్రసారం చేస్తుంది. ఎనలిటిక్ ఎబిలిటీ, మాథమెటిక్స్, కమ్యూనికేషన్ ఎబిలిటీ తదితర సబ్జెక్టులపై రోజుకు రెండు సబ్జెక్టుల చొప్పున ప్రసారం చేయనున్నామని, విద్యా ఛానల్ లో ఉదయం ఐదు నుండి ఆరు గంటల వరకు, నిపుణ ఛానల్ లో సాయంత్రం ఐదు నుండి ఆరు గంటల వరకు డిజిటల్ లెసన్స్ ప్రసారమౌతాయని, విద్యార్థులు టి-సాట్ డిజిటల్ లెసన్స్ సద్వినియోగం చేసుకోవాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఈ వారం అనలిటికల్ ఎబిలిటీ అండ్ స్టాటిస్టికల్ ఎబిలిటీ పాఠాలను నిపుణులు పరీక్షల కోణంలో విశ్లేషించారు.




| ICET |
| --- |
| ICET \| Analytical Ability (Section - A) : Verbal Reasoning -Analogy \| T-SAT |
| ICET \| Statistical Ability (Section - B) : Statistics - Measures of Dispersion (Part-1) \| T-SAT |
| ICET \| Analytical Ability (Section - A) : Verbal Reasoning - Alphabet & Number Test \| T-SAT |
| ICET \| Statistical Ability (Section - B) : Statistics - Measures of Dispersion (Part-2) \| T-SAT |
| ICET \| Analytical Ability (Section - A) : Verbal Reasoning - Coding & Decoding (Part-1) \| T-SAT |
| ICET \| Statistical Ability (Section - B) : Statistics - Measures of Dispersion (Part-3) \| T-SAT |
| ICET \| Statistical Ability (Section - B) : Statistics - Probability (Part-1) \| T-SAT |
| ICET \| Analytical Ability (Section - A) : Reasoning - Coding & Decoding (Part-2) \| T-SAT |
| ICET \| Analytical Ability (Section - A) : Reasoning - కోడింగ్ అసమానతలు \| T-SAT |
| ICET \| Statistical Ability (Section - B) : Statistics - Probability (Part-2) \| T-SAT |
| ICET \| Analytical Ability (Section - A) : Verbal Reasoning - Series Test (Part-1) \| T-SAT |
| ICET \| Statistical Ability (Section - B) : Statistics - Probability (Part-3) \| T-SAT |

"విశ్వాసం పోగొట్టుకోవడమే అన్నింటికన్నా పెద్ద నష్టం" - అబ్రహాం లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 24

- ఆంధ్ర షెల్లీగా పేరుబడ్డ భావకవి దేవులపల్లి కృష్ణశాస్త్రి మరణం – 1980
- సెంట్రల్ ఎక్సైజ్ డే
- కాన్పూర్‌లో ఉద్యోగుల రాష్ట్ర బీమా కార్పొరేషన్‌ను ప్రారంభించారు – 1952
- వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి వ్యక్తి సచిన్ టెండూల్కర్ – 2010
- సాహితీవేత్త, విద్యావేత్త, కట్టమంచి రామలింగారెడ్డి మరణం – 1951
- జయలలిత (నటి, తమిళనాడు 5 వ ముఖ్యమంత్రి) జయంతి – 1948
- భారతీయ సినిమా నటి శ్రీదేవి మరణం – 2018
- బాలానందం రేడియో అన్నయ్య న్యాయపతి రాఘవరావు మరణం - 1984

## టి-సాట్ ప్రసారం చేస్తున్న ఎప్‌సెట్ 2026 అవగాహన పాఠాలు

తెలంగాణ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ఎంట్రెన్స్ టెస్ట్ 2026 "ఎప్‌సెట్" పరీక్షలను జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ నిర్వహిస్తున్నది. మే నెలలో జరగబోయే పరీక్షలకు సమాయత్తమవుతున్న అభ్యర్థుల విజయం కోసం టి-సాట్ ప్రత్యేక అవగాహన తరగతులను ప్రసారం చేస్తున్నది. నిపుణ మరియు విద్య ఛానళ్ళలో రెండు గంటలు, రెండు సబ్జెక్టుల చొప్పున మొత్తం నాలుగు పాఠ్యాంశాలపై అవగాహన కల్పించడం జరుగుతోంది. మరి గతవారం ప్రసారమైన క్లాసులలో భాగంగా నిపుణలో మ్యాథ్స్ 2A, ఫిజిక్స్, విద్య ఛానల్లో మ్యాథ్స్ 1A, కెమిస్ట్రీ సబ్జెక్టులలో పరీక్షల కోణంలో నిపుణులు అవగాహన కల్పించారు. ఎప్‌సెట్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల సౌలభ్యం కోసం టి-సాట్ యూట్యూబ్, యాప్ లలో నిక్షిప్తం చేసింది. పరిశీలించగలరు.



## టీజీ ఎడ్సెట్ 2026: టి-సాట్ ఆధ్వర్యంలో గైడెన్స్ క్లాసులు



కామన్ ఎంట్రన్స్ టెస్ట్ "టీజీ ఎడ్సెట్ 2026" లో ఉత్తీర్ణులయిన అభ్యర్థులు బి.ఇడి రెగ్యులర్ కోర్సులను అభ్యాసం చేయడానికి చక్కటి అవకాశాన్ని కాకతీయ యూనివర్శిటీ, వరంగల్ కల్పిస్తోంది. యూనివర్శిటీ ఆధ్వర్యంలో మే నెలలో జరిగే పరీక్షలను దృష్టిలో పెట్టుకుని టి-సాట్ సిలబస్ ఆధారంగా, విషయ నిపుణులతో రూపొందించిన శిక్షణా కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది. ఔత్సాహిక అభ్యర్థులకు వీలైన సమయంలో వీక్షించేందుకు వీలుగా టి-సాట్ యాప్స్ అండ్ యూట్యూబ్ లలో నిక్షిప్తం చేసింది. గతవారం టి-సాట్ నిపుణ ఛానల్ లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ పాఠ్యాంశాలను ప్రసారం చేయగా, టి-సాట్ విద్య ఛానల్ లో జనరల్ ఇంగ్లీష్, అంతర్జాతీయ సంబంధాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ గవర్నెన్స్ పాఠాలను ప్రసారం చేసింది.

"ఓటమి ఎరుగని వ్యక్తికన్నా, విలువలతో జీవించే వ్యక్తి గొప్పవాడు - ఐన్‌స్టీన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# Ed.CET

| |
|---|
| TG Ed.CET \| Mathematics - Trigonometry (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Physics - Magnetism (అయస్కాంతత్వం) (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Competitive General English - One Word Substitutions (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| International Relations - OPEC \| T-SAT |
| TG Ed.CET \| General Science - Science & Technology - Energy Resources(శక్తి వనరులు) (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Indian Polity & Constitution Devices Used In Parliament \| T-SAT |
| TG Ed.CET \| Mathematics - Trigonometry (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Physics - Waves (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Chemistry - Basic Concepts \| T-SAT |
| TG Ed.CET \| Competitive General English - One Word Substitutions (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| International Relations - Brics \| T-SAT |
| TG Ed.CET \| General Science - Science & Technology - Energy Resources(శక్తి వనరులు) (Part-3) \| T-SAT |
| TG Ed.CET \| Indian Polity & Constitution - Legislative Procedure \| T-SAT |
| TG Ed.CET \| Mathematics - Trigonometry (Part-3) \| T-SAT |
| TG Ed.CET \| Physics - Waves (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Chemistry - Types of Chemical Reactions \| T-SAT |
| TG Ed.CET \| Competitive General English - Root Words \| T-SAT |
| TG Ed.CET \| International Relations - SAARC \| T-SAT |
| TG Ed.CET \| General Science - Science & Technology - Nuclear Sector (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Indian Polity & Constitution - State Legislature \| T-SAT |
| TG Ed.CET \| Mathematics : Geometry - Lines & Angles \| T-SAT |
| TG Ed.CET \| Physics - Sound (ధ్వని)(Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Competitive General English - Synonyms and Antonyms \| T-SAT |
| TG Ed.CET \| International Relations - Trade Agreements of India \| T-SAT |
| TG Ed.CET \| General Science - Science & Technology - Nuclear Sector (Part-2) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# Ed.CET

TG Ed.CET | Governance - రాజ్యాంగతా పరిపాలన | T-SAT

TG Ed.CET | Mathematics : Geometry - Triangle | T-SAT

TG Ed.CET | Physics - Sound (ధ్వని)(Part-2) | T-SAT

TG Ed.CET | Chemistry - Atomic Structure (పరమాణు నిర్మాణం) (Part-2) | T-SAT

TG Ed.CET | Competitive General English: Para - Jumbles | T-SAT

TG Ed.CET | International Relations - Foreign Policy of India (భారత విదేశాంగ విధానం) | T-SAT

TG Ed.CET | General Science - Science & Technology - Computers - ICT (Part-1) | T-SAT

TG Ed.CET | Governance - రాజ్యాంగతా పరిపాలన (Part-2)| T-SAT

TG Ed.CET | Mathematics : Identifying The Nets Of 3D Shapes | T-SAT

TG Ed.CET | Physics - Heat (ఉష్ణము) (Part-1) | T-SAT

TG Ed.CET | Chemistry - Chemical Bonding (రసాయన బంధం) (Part-1) | T-SAT

TG Ed.CET | Competitive General English: Reading Comprehension & Cloze Test | T-SAT

TG Ed.CET | General Knowledge : International Organizations & Head Quarters | T-SAT

TG Ed.CET | General Science - Science & Technology - Computers - ICT (Part-2) | T-SAT

TG Ed.CET | Governance - Ardham, Pradhanyatha (అర్థం, ప్రాధాన్యత) | T-SAT

TG Ed.CET | Mathematics: Mensuration | T-SAT

TG Ed.CET | Physics - Heat (ఉష్ణము) (Part-2) | T-SAT

TG Ed.CET | Chemistry - Chemical Bonding (రసాయన బంధం) (Part-2) | T-SAT

TG Ed.CET | Competitive General English: Reading Comprehension | T-SAT


TG Ed.CET | General Knowledge : Countries, Capitals & Currency | T-SAT

TG Ed.CET | General Science - Science & Technology - Digital India | T-SAT

TG Ed.CET | Governance - Paripalana - Suparipalana (పరిపాలన - సుపరిపాలన) | T-SAT


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## లా అండ్ పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్: శిక్షణ తరగతులు




ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మే నెలలో నిర్వహించబోతున్న తెలంగాణ లా అండ్ పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం సన్నద్ధం అవుతున్న ఔత్సాహిక అభ్యర్థులను ఉద్దేశించి టి-సాట్ అవగాహన కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. టి-సాట్ నిపుణ, విద్యా ఛానళ్ళలో ప్రసారమవుతున్న గతవారం క్లాసులలో చరిత్ర, లీగల్ ఆప్టిట్యూడ్ సబ్జెక్టులపై నిపుణులు అవగాహన కల్పించారు. పార్ట్-ఎ లో హిస్టరీ సబ్జెక్టులో డిల్లీ సుల్తానులు-లోడీ వంశం, సూర్ వంశం, మరాఠా రాజ్యం, 1857 తిరుగుబాటు, సహాయ నిరాకరణ ఉద్యమం, క్విఇట్ ఇండియా ఉద్యమం పాఠాలు ప్రసారమయ్యాయి. లీగల్ ఆప్టిట్యూడ్ లో భాగంగా అల్టర్నేటివ్ డిస్ప్యూడ్ రిజల్యూషన్, ఇంపార్టెంట్ కేస్ లాస్, కానిస్టిట్యూషనల్ లా సబ్జెక్టులో భారత రాజ్యాంగం, ఫండమెంటల్ రైట్స్, ఫండమెంటల్ డ్యూటీస్ అంశాలను నిపుణులు బోధించారు.

## LAWCET

| |
|---|
| TG LAWCET \| Medieval India - ఢిల్లీ సుల్తానులు - ఖిల్జి వంశము \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Intellectual Property Rights (IPR) \| T-SAT |
| TG LAWCET \| Medieval India - ఢిల్లీ సుల్తానులు - లోడి వంశము \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Alternative Dispute Resolution (ADR) \| T-SAT |
| TG LAWCET \| GK - History (Part-A) - సూర్ వంశం \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Important Case Laws \| T-SAT |
| TG LAWCET \| GK - History (Part-A) - మరాఠా రాజ్యం (Marata Rajyam) \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Miscellaneous Laws \| T-SAT |
| TG LAWCET \| GK - History (Part-A) - 1857 తిరుగుబాటు (Revolt) \| T-SAT |
| TG LAWCET \| Constitutional Law - Introduction to the Indian Constitution \| T-SAT |
| TG LAWCET \| GK - History (Part-A) - గాంధేయ యుగం - సహాయ నిరాకరణ ఉద్యమం \| T-SAT |
| TG LAWCET \| Constitutional Law - Fundamental Rights \| T-SAT |
| TG LAWCET \| GK - History (Part-A) - Quit India Movement (క్విట్ ఇండియా ఉద్యమం) \| T-SAT |
| TG LAWCET \| Constitutional Law - DPSP & Fundamental Duties \| T-SAT |

"కారణం లేకుండా ఎవరికీ కోపం రాదు, అయితే ఎప్పుడో కానీ సరైన కారణం ఉండదు" - బెంజమిన్ ఫ్రాంక్లిన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET


Continuation...

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 25

- భారతదేశం యొక్క మొట్టమొదటి వ్యూహాత్మక ఉపరితలం నుండి ఉపరితల క్షిపణి 'పృథ్వీ' విజయవంతంగా పరీక్షించబడింది – 1988
- తెలుగు సినిమా నిర్మాత, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత బి.నాగిరెడ్డి మరణం – 2004
- ఆస్ట్రేలియా క్రికెట్ లెజెండ్, సర్ డోనాల్డ్ బ్రాడ్మాన్ మరణం – 2001
- సినీ నటి దివ్యభారతి పుట్టినరోజు – 1974
- ఆధ్యాత్మిక గురువు మెహర్ బాబా జననం – 1894
- స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం విమోచన పోరాటయోధుడు కాటం లక్ష్మీనారాయణ మరణం - 2010

### జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కార్యక్రమాలు

పోటీ పరీక్షలకు సంసిద్ధులయ్యే అభ్యర్థులు ముందుగా దృష్టి సారించేది సిలబస్ ఆధారంగా రూపొందించిన పుస్తకాలు లేదా డిజిటల్ కార్యక్రమాల వైపు. వీరిని దృష్టిలో పెట్టుకొని పోటీ పరీక్షలన్నింటికీ కలిపి అవగాహన కల్పించే దిశగా టి-సాట్ కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేయడానికి ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన ప్రతీ రోజు నిపుణ, విద్య చానళ్ళలో నాలుగు సబ్జెక్టుల చొప్పున ప్రసారం చేస్తూ ఔత్సాహిక అభ్యర్థులకు దన్నుగా టి-సాట్ నిలుస్తోంది. గతవారం సైన్స్ అండ్ టెక్నాలజీ అంశంలో డిఫెన్స్ సెక్టార్, ఎనర్జీ రిసోర్సెస్, న్యూక్లియర్ సెక్టార్ పాఠ్యాంశాలను ప్రసారం చేసింది. తెలంగాణ ఉద్యమంలో భాగంగా మిలిటరీ అండ్ పౌర పరిపాలన, హైదరాబాద్ సంస్థానాలు, భూదానోద్యమం, 1952 ముల్కీ ఉద్యమం వంటి పాఠాలను ప్రసారం చేసింది. సామాజిక వెలిలో భాగంగా డ్రగ్స్ అబ్యూజ్, యువత ఆందోళనలు, కులం-వెలి బహిష్కరణ పాఠాలను నిపుణులు బోధించగా, ప్యూర్ మ్యాథ్స్ లో సింప్లిఫికేషన్, ఎల్ సి ఎమ్-హెచ్ సి ఎఫ్, ప్రోగ్రెసన్ పార్ట్ భాగాలను బోధించారు.




## GENERAL STUDIES

## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Telangana Economy - Agriculture (Pashuposhana) (Part-4) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Movement - ముల్కీ ఉద్యమం ఆవిర్భావం \| General Studies for All Competitive Exams |
| Social Exclusion - Terrorism (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS


| |
|---|
| Telangana Movement - మిలిటరీ పరిపాలన మరియు పౌర పరిపాలన \| General Studies for CE \|T-SAT |
| Social Exclusion - Drugs Abuse (మాదకద్రవ్యాలు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Verbal Reasoning - Clocks (గడియారాలు) (Part-1) \| General Studies for All Competitive Exams \| TSAT |
| Telangana Economy - Industries & Services (Part-2) \| General Studies for All Competitive Exams |
| Telangana Movement - హైదరాబాద్ సంస్థానం విలీనం \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - Yuvatha Andolanalu \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Verbal Reasoning - Clocks (గడియారాలు) (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-3) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - బూర్గుల రామకృష్ణా రావు ప్రభుత్వం - చర్యలు \| General Studies for All CE |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-4) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Bhudaanodhyamam (భూదానోద్యమం) \| General Studies for All CE |
| Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-2) \| General Studies for All Competitive Exams |
| Verbal Reasoning - Calendar (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-3) \| General Studies for All Competitive Exams |
| Indian Geography- Industries (పరిశ్రమలు)(Part-5) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - 1952 Mulki Udyamam \| General Studies for All Competitive Exams |
| Verbal Reasoning - Mathematical Operations \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Economy - Service Sector (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - ఫజల్ అలీ కమిటీ ఏర్పాటు-నివేదిక (Part-1) \| General Studies for All CE |
| Social Exclusion - NCRB Report \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Verbal Reasoning - Venn - Diagrams \| General Studies for All Competitive Exams \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Verbal Reasoning - Sitting - Arrangement (Part-2) \| General Studies for All Competitive Exams \| TSAT |
| Social Exclusion - Terrorism (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Verbal Reasoning - Sitting - Arrangement (Part-1) \| General Studies for All Competitive Exams \| TSAT |

## జనరల్ నాలెడ్జ్: జనవరి 2026 ముఖ్యమైన తేదీలు




సాధారణ పరిజ్ఞానాన్ని కలిగిస్తూ పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు జనరల్ నాలెడ్జ్ అంశాలతో కూడిన కంటెంట్ ను టి-సాట్ నెట్వర్క్ అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి నెలలో వచ్చే ముఖ్యమైన తేదీలు, వాటి వెనుకున్న ఆవశ్యకతలతో పాటు వాటిని ఎప్పుడు, ఎలా నిర్వహించారు మొదలైన ఆసక్తికర సంఘటనలతో కూడిన అంశాలను ఇందులో తెలుసుకోవచ్చు. ముఖ్యంగా జనవరి 1న జరుపుకుంటున్న ప్రపంచ కుటుంబ దినోత్సవం, లూయిస్ బ్రెయిలీ జన్మ దినాన్ని పురస్కరించుకుని జనవరి 4న జరుపుకుంటున్న ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం గురించి తెలుసుకోవచ్చు. వీటితో పాటు ప్రపంచ యుద్ధ అనాధల దినోత్సవం విశిష్టతలను, ప్రతీ రెండు సంవత్సరాలకు జరుపుకునే ప్రవాసీ భారతీయ దివస్ గురించి తెలుసుకోవచ్చు. ఇంకా జాతీయ యువజన దినోత్సవం, మకర సంక్రాంతి, భారత సైనిక, జాతీయ స్టార్టప్, పరాక్రమ దివస్, జాతీయ బాలికా దినోత్సవాల గురించి కూడా తెలుసుకోవచ్చు.

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 26

- బోస్నియాలో 1992-95 క్రూరమైన యుద్ధంలో అంతర్జాతీయ న్యాయస్థానం హేగ్ సెర్బియా మారణహోమన్ని క్లియర్ చేసింది –2007
- భారత దేశంలో మొదటి గాలిపటాల మ్యూజియం శంకర కేంద్ర అహ్మదాబాదులో ప్రారంభమైంది – 1984
- సామాజిక కార్యకర్త హేమలతా లవణం జయంతి – 1932
- పాశ్చాత్య వైద్యంలో పట్టాపొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలు ఆనందీబాయి జోషి మరణం – 1887
- భారతీయ అతివాద స్వాతంత్ర్య సమరయోధుడు వి.డి.సావర్కర్ మరణం – 1966
- ఆంధ్రా క్రికెటర్ వేణుగోపాలరావు పుట్టినరోజు - 1982

"మంచి వ్యక్తిత్వమే మనిషికి అసలైన ఆభరణం" - స్వామి వివేకానంద

Continuation...

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్ వివరాలు

## ఉద్యోగాలు :

- హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్ ఇంజినీర్స్, డిప్లొమా ఇంజినీర్స్, సేఫ్టీ ఆఫీసర్స్ తదితర పోస్టులు
- మినీరత్న కంపెనీ హెచ్ ఎల్ ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ లో మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- హైదరాబాద్ రాజేంద్రనగర్ – నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ లో వీడియో ఎడిటర్, ట్రెయినింగ్ మేనేజర్ తదితర పోస్టులు
- కోల్ ఇండియా – మహానది కోల్ ఫీల్డ్స్ లో మైనింగ్ సర్దార్, సర్వేయర్, టెక్నీషియన్ తదితర పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లో స్పెషలిస్ట్ క్యాడర్(అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, డిప్యూటీ మేనేజర్) పోస్టులు
- న్యూఢిల్లీ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు
- ముంబై – రైల్వే రిక్రూట్ మెంట్ సెల్ (ఆర్.ఆర్.సి)- వెస్ట్రన్ రైల్వేలో అప్రెంటిస్ పోస్టులు

## ప్రవేశాలు:

- డెహ్రాడూన్ – భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ – రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ లో ఎనిమిదో తరగతి ప్రవేశాలు

### ఆరోగ్యమిత్ర: సనస్ సమస్యలు – అధునాతన చికిత్సలు




సైనసెస్ గదుల్లో వచ్చే వాపును సైనస్ అంటారని సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కెవిఎస్ఎస్ఆర్కే శాస్త్రి అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో "సైనస్ సమస్యలు – అధునాతన చికిత్సలు" అనే అంశంపై డాక్టర్ శాస్త్రి మాట్లాడుతూ అందరికీ ఒకే రకమైన సైనసైటిస్ రాదని అన్నారు. ఎలర్జీ, వైరల్ ఇన్ఫెక్షన్స్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్, పొల్యూషన్ వలన లేదా వాతావరణంలో కొన్ని రకాల రసాయనాల విడుదలైనప్పుడు గాని సైనస్ సమస్యలు వస్తాయని అన్నారు. సాధారణ సైనస్ సమస్యలు ఒక వారంలోపల తగ్గిపోతాయని, సైనస్ ఉధృతిని బట్టి మందులు ఇస్తామని అన్నారు. ఏదిఏమైనా సైనస్ లక్షణాలను త్వరగా గుర్తించి, చికిత్స తీసుకోవడం ఉత్తమమని అన్నారు. నేసల్ ఎండోస్కోపీ, సీటీ స్కాన్ విధానం ద్వారా సైనస్ సమస్యలు తెలుసుకుంటామని, తీవ్రమైన సమయంలో చికిత్స అవసరమవుతుందని అన్నారు. ఇపుడు అందుబాటులోకి వచ్చిన అధునాతన సాంకేతికత వల్ల చాలా సులువుగా సర్జరీ ప్రక్రియ అయిపోతుందని పేర్కొన్నారు.

"మాట్లాడటం మనకు లభించిన ఒక వరం, కానీ అదుపులో ఉంచుకొని మాట్లాడు" - రామకృష్ణ పరమహంస

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 27

- అంతర్జాతీయ ధ్రువ ఎలుగుబంటి రోజు
- మరాఠీ దివాస్ (మరాఠీ భాషా దినం)
- సుజాత రంగరాజన్ (ఇంజనీర్, రచయిత) మరణ వార్షికోత్సవం – 2008
- ప్రపంచ ఎన్జీఓ దినోత్సవం
- కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బి. ఎస్. యడ్యూరప్ప పుట్టినరోజు – 1943
- స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ అజాద్ మరణం – 1931
- లోక్‌సభ మొదటి స్పీకరు జి.వి.మావలాంకర్ మరణం – 1956
- ఆంగ్లో-అమెరికన్ నటి ఎలిజబెత్ టేలర్ పుట్టినరోజు – 1932
- అహమ్మదాబాదు వెళుతున్న సబర్మతి ఎక్స్‌ప్రెస్ ఎస్-6 బోగీలో పెట్రోలు పోసి దహనం చేయడం వల్ల అయోధ్య నుంచి వస్తున్న 59 మంది విశ్వహిందూ పరిషత్తు కరసేవకులు మరణించారు - 2002

## మనోమిత్ర: పరీక్షల ఒత్తిడి – పరిష్కార మార్గాలు




సాధారణమైన ఒత్తిడి, పరీక్షల సమయంలోని ఒత్తిడి విభిన్నమైనవని సైకాలజిస్ట్ డాక్టర్ కె. దేవికా రాణి అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో "పరీక్షల ఒత్తిడి – పరిష్కార మార్గాలు" అనే అంశంపై మాట్లాడుతూ విద్యార్థుల మేధో సామర్థ్యాలు, అభ్యసన మార్గాల్లో తేడాలుంటాయని అన్నారు. ముఖ్యంగా వేరొకరితో పోల్చుకున్నప్పుడు భయాలు, ఆందోళనలు, ఒత్తిడులు ప్రారంభమవుతాయని అన్నారు. అలాగే తల్లిదండ్రుల ప్రభావం, విద్యార్థులు సరిగా చదవకపోవడం, పాఠ్యాంశాలలో మార్పులున్నప్పుడు, అభిజ్ఞా వైరుధ్యాలు ఏర్పడ్డప్పుడు ఒత్తిడి కలుగుతుందని అన్నారు. ప్రతికూల ఆలోచనలు ఉంటే గందరగోళానికి గురై సరైన నిర్ణయం తీసుకోలేరని అన్నారు.  అందుకే సరైన నిద్ర, విశ్రాంతి అవసరమని, సానుకూల ఆలోచనలకు తావివ్వాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆలోచనా విధానం మారాలని, పరీక్షలలో తనకు సమాధానాలు తెలిసిన ప్రశ్నలకు జవాబులు వ్రాయాలని, రానివాటికి తెలిసినంతవరకు వ్రాయాలని, అప్పుడు ఫలితాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు.


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 28

- జాతీయ విజ్ఞాన దినోత్సవము
- ప్రపంచ దర్జీల దినోత్సవము
- భారత ప్రథమ రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ మరణం – 1963
- గిరీష్ చంద్ర ఘోష్ (నాటక రచయిత) జన్మదినం – 1844
- భారత ఉపరాష్ట్రపతిగా పనిచేసిన కృష్ణకాంత్ జననం - 1927

### రైతుమిత్ర: వివిధ పంటల్లో విత్తనోత్పత్తి – మెళకువలు



తెలంగాణ జిల్లాల్లో విత్తనోత్పత్తికి చక్కటి వాతావరణంతో పాటు పుష్కలమైన వనరులు ఉన్నాయని, అంతకుమించి అభ్యుదయ రైతులు ఉన్నారని రాజేందర్ నగర్ విత్తన పరిశోధన, సాంకేతిక కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. కె. సుకుమార్ అన్నారు. రైతుమిత్ర కార్యక్రమంలో "వివిధ పంటల్లో విత్తనోత్పత్తి – మెళకువలు" అనే అంశంపై సుకుమార్ మాట్లాడుతూ ప్రతీ రైతు విత్తనోత్పత్తిదారుడిగా తయారవాలని పేర్కొన్నారు. నాణ్యమైన విత్తనాన్ని ఎప్పుడైతే తయారు చేసుకోగలమో అప్పుడు అధిక దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అధిక దిగుబడులు కలగడానికి రబీ కాలం అనుకూలమైనదని అన్నారు. సమస్యాత్మక నేలల్లో మాత్రం సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా పంట ఏ కాలానికి అనుకూలమైనదో చూసుకుని దానికి తగ్గట్టుగ ఖరీఫ్, రబీ సీజన్లలో వేసుకోవాలని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు మార్చి 01

- సెయింట్ డేవిడ్స్ రోజు
- ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం
- స్వీయ హాని అవగాహన రోజు
- అంతర్జాతీయ వీల్‌చైర్ రోజు
- తెలుగు సినిమా గాయకుడు ఎన్. సి. కారుణ్య పుట్టినరోజు – 1986
- అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐ ఎం ఎఫ్) తన ఆర్థిక కార్యకలాపాలను ప్రారంభించింది – 1947
- భారతీయ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి కుంజరని దేవి పుట్టినరోజు – 1968

"అందం లేని లోటును మంచి స్వభావం పూరిస్తుంది, మంచి స్వభావం లేని లోటును అందం పూరించలేదు" - మదర్ థెరెసా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

మార్చ్ 02nd Rythumithra

06:00PM – 07:00PM మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు

TG EDCET 2026 06:00AM – 07:00AM

07:00AM – 08:00AM

మార్చ్ 05th MANO MITHRA

04:00PM – 05:00PM

మార్చ్ 06th Aarogya Mithra

04:00PM – 05:00PM

మార్చ్ 07th Vyavasayam

06:00PM – 07:00PM

మార్చ్ 08th Spoorthy

11:00AM – 12:00PM



"విశ్వాసం పోగొట్టుకోవడమే అన్నింటికన్నా పెద్ద నష్టం" - అబ్రహాం లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| మార్చ్ 03rd Horticulture<br><br>04:00PM – 05:00PM<br><br>మార్చ్ 04th<br><br>Saagu Chattalu 04:00PM – 05:00PM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు<br><br>VYAVASAYAM SPECIAL<br><br>05:00AM – 06:00AM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు<br><br>TG EDCET 2026<br><br>06:00AM – 07:00AM<br><br>07:00AM – 08:00AM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు<br><br>OSMANIA UNIVERSITY 08:30AM – 10:00AM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు<br><br>GS FOR ALL COMPETITIVE EXAMS<br><br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM | మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు TG ICET 2026<br><br>05:00AM – 05:30AM 05:30AM – 06:00AM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు<br><br>TG LAWCET 2026<br><br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు<br><br>TG EAPCET 2026<br><br>07:00AM – 08:00AM 08:00AM – 09:00AM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు<br><br>SIET 09:30AM - 10:00AM<br><br>10:00AM - 10:30AM 12:00PM - 12:30PM<br><br>01:30PM - 02:00PM 02:00PM - 02:30PM<br><br>03:00PM - 03:30PM 03:45PM - 04:15PM<br><br>మార్చ్ 08th<br><br>AAROGYAMITHRA<br><br>11:00AM - 12:00PM |



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు TG ICET 2026<br>05:00PM – 05:30PM 05:30PM – 06:00PM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు TG LAWCET 2026<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు<br>TG EAPCET 2026<br>07:00PM – 08:00PM<br>08:00PM – 09:00PM | మార్చ్ 08th MANOMITHRA 12:00PM – 01:00PM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు DR. BROAU 12:30PM – 01:30PM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు CURRENT AFFAIRS<br>03:10PM – 03:35PM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS 05:00PM - 05:30PM<br>05:30PM - 06:00PM 09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br><br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM<br><br>మార్చ్ 02nd Spoorthy 07:00PM – 08:00PM<br>మార్చ్ 02 నుంచి మార్చ్ 08 వరకు<br>TG EDCET 2026 08:00PM – 09:00PM 09:00PM – 10:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
You Tube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET